# DISTRICT COMMON EXAMINATION BOARD – KADAPA – YSR Dist. 21T

## *Action Plan* GRAND TEST -2 *2019-2020*

13-01-2020

## సాంఘిక శాస్త్రం పేపర్ -1

Day - 50

(తెలుగు మాధ్యమం)

**Class: 10** | **Max. Marks: 50** | **Time: 2.45Hrs**

**విద్యార్థులకు సూచనలు :**

1. ఈ ప్రశ్న పత్రం లో 4 సెక్షన్లు మరియు 33 ప్రశ్నలుంటాయి.
2. మీకిచ్చిన సమాధాన పత్రాలలోనే అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.
3. నాలుగవ విభాగంలో గల ప్రశ్నలకు అంతర్గత ఎంపిక కలదు.
4. అన్ని ప్రశ్నలకు సమాధానాలు స్పష్టంగా, గుండ్రంగా వ్రాయండి.
5. 2.45 గంటలలో 15నిII ప్రశ్న పత్రం చదవడానికి కేటాయించడమైనది.

## Section - I

**సూచనలు: 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి.** 12 X ½ = 6

**2. ప్రతి ప్రశ్నకు ½ మార్కు.**

**1.** కొంకణ తీరం దీనికి సంభందించినది.

**a)** కర్ణాటక **b)** మహారాష్ట్ర **c)** ఒరిస్సా **d)** తమిళనాడు

**2.** భారత ప్రామాణిక రేఖాంశం ఎన్ని రాష్ట్రాల గుండా వెళుతున్నది?

**3.** బ్రహ్మపుత్ర నది యొక్క ఉపనదులేవి?

**4.** క్రింది వానిలో అసంపూర్తిగానున్న జతను పూరించండి.

**a)** హివారే బజార్: మహారాష్ట్ర **b)** మాక్ డోక్ డింపెప్ లోయ:

**5.** కుడంకుళం అణువిద్యుత్ వ్యతిరేఖ నిరసనోద్యమ ముఖ్య లక్ష్యమేమిటి?

**6.** క్రింది వానిలో సరియైన వాక్యాన్ని కనుగొనుము.

**i)** భిన్న వ్యక్తులకు భిన్న లక్ష్యాలుంటాయి. **ii)** అబిడాన్ నగరం నైజీరియాలో కలదు.

A) i మాత్రమే B) ii మాత్రమే C) i మరియు ii D) ఏదీకాదు

**7.** క్రింది వానిలో భిన్న మైన దానిని కనుగొనండి.

**a)** డాక్టర్ **b)** ఇంజనీర్ **c)** కార్పెంటర్ **d)** టీచర్

**8.** మొదటి శ్రేణి నగరానికి ఒక ఉదాహరణనివ్వండి?

**9.** నర్మదా నది జన్మ స్థానమేది?

**10.** క్రింది రాష్ట్రాల్ని తూర్పు నుంచి పడమరకు అమర్చండి.

a) ఛత్తీస్ ఘర్ **b)** గుజరాత్ **c)** పశ్చిమ బెంగాల్ **d)** త్రిపుర

**11,** ప్రస్తుత భారతదేశ జనగణన ప్రధాన కమీషనర్ ఎవరు?

**12.** క్రింది వానిలో తప్పుగానున్న వాక్యాన్ని సరిచేసి రాయండి.

**a)** సిక్కిం 100%సేంద్రీయ వ్యవసాయ ఘనత సాధించిన తొలి రాష్ట్రం

**b)** ఆర్టికల్ 28 వ్యక్తి స్వేచ్ఛకు సంభందించినది.

## Section - II

**సూచనలు: 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి.** **8X1=8**

**2. ప్రతి ప్రశ్నకు 1 మార్కు.**

**13.** దో ఆట్ అంటే ఏమిటి ? దానికి ఒక ఉదాహరణనివ్వండి.

**14.** ప్రక్క గ్రాఫ్ ఆధారంగా క్రింది ప్రశ్నలకు జవాబులిమ్ము.

**a)** ఈ గ్రాఫ్ ఏమి తెలియచేస్తున్నది?

**b)** ఏ దశాబ్దంలో ఎక్కువ జనాభా వృద్ధి కనిపిస్తున్నది?




**15.** ప్రక్క పటం ఆధారంగా క్రింది ప్రశ్నలకు జవాబులిమ్ము.

**a)** గంగా నది పటం చూసి అది ప్రవహిస్తున్న రాష్ట్రాల పేర్లు రాయండి?

**b)** ఈశాన్య రాష్ట్రాల గుండా ప్రవహిస్తున్న నది ఏది?




**16.** సైలెంట్ స్ప్రింగ్ పుస్తకం యొక్క సారాంశం ఏమిటి?

**17.** IPCCని విస్తరించండి?

**18.** అటవీ నిర్మూలన సమస్యను అధిగమించుటకు ఏవైనా రెండు చర్యల్ని సూచించండి?

**19**"చాలా మంది ప్రస్తుత సామాజిక సమస్యలకు మూలం పెరుగుతున్న జనాభాయే కారణమని నిందిస్తుంటారు" దీనిపై నీ అభిప్రాయమేమిటి?

**20.** జనాభా వలసలకుగల రెండు కారణాలను రాయండి?

## Section - III

**సూచనలు: 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి.** **8X 2=16**

**2. జవాబును 4 లేదా 5 వాక్యాలలో వ్రాయండి.** **ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.**

**21.** ఇండో - గంగా మైదానాలు వ్యవసాయాభివృద్ధికి ఎలా తోడ్పడుతున్నాయి?

**22.** అవ్యవస్థీకృత రంగములోని కార్మికుల జీవన పరిస్థితుల్ని ఎలా మెరుగు పరచాలి?

**23.** ప్రజా పంపిణీ వ్యవస్థ పనితీరును వివరించండి?

**24.** పట్టణీకరణ సమస్యల్ని వ్రాయండి?

**25.** ప్రక్క పట్టిక ఆధారంగా క్రింది ప్రశ్నలకు జవాబులిమ్ము.

**a)** పై పట్టిక లో కేవలం స్త్రీలు మాత్రమే చేసే పనులులేవి?

**b)** స్త్రీలు ఎందుకు పురుషులకంటే తక్కువ వేతనం పొందుతున్నారు?

*డిసెంబరు 2011లో వివిధ వ్యవసాయ పనులకు ఆంధ్రప్రదేశ్‌లో రోజువారీ కూలి రేట్లు (రూపాయలలో)*

| కార్మికులు | దున్నటం | విత్తటం | కలుపు తీయటం | నాట్లు వేయటం | కోత | పోత | నూర్పిడి | పత్తి ఏరడ |
|---|---|---|---|---|---|---|---|---|
| పురుషులు | 214 | 197 | 215 | - | 164 | 168 | 152 | - |
| స్త్రీలు | - | 152 | 130 | 143 | 126 | 124 | 118 | 136 |

**26.** **ప్రక్క పటం ఆధారంగా క్రింది ప్రశ్నలకు జవాబులిమ్ము.**




**a)** ఏ రాష్ట్రాలు అల్ప ఉష్ణోగ్రతను కలిగి ఉన్నాయి?

**b)** ఉత్తర భారతంలోని రాష్ట్రాలు ఎందుకు చలికాలంలో అల్ప ఉష్ణోగ్రతల్ని నమోదు చేస్తున్నాయి?

**27.** దేశఆర్థికాభివృద్ధి పనిచేసే జనాభా పై ఆధారపడి ఉంది. ఎలా?

**28.** సేంద్రియ వ్యవసాయాన్ని అభివృద్ధి చేయుటకై ఏవైనా రెండు నినాదాలు రాయండి?

## Section - IV                                                    5X 4=20

**సూచనలు: అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి. సమాధానం 8 లేక 10 వాక్యాలలో వ్రాయండి.**

**ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక కలదు. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.**

**29.** భారతదేశ ఋతుపవన వ్యవస్థను వివరించండి?

**(Or)**

స్థిర జీవన విధానం వల్ల మానవ జీవనంలో కలిగిన మార్పుల్ని వివరించుము?

**30.** " అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ ఆర్థికాభివృద్ధి కోసం ఖనిజ, ఇంధన వనరుల్ని వినియోగించుకోకపోతే తమ భవిష్యత్ నాశనమవుతుందని వాదిస్తున్నాయి"

**ప్రశ్న:** అభివృద్ధి కోసం శిలాజ ఇంధనాల వినియోగం తప్పనిసరేనా? దీని పై నీ వ్యాఖ్య ఏమిటి?

**(Or)**

భూగర్భ జలాల వినియోగం మరియు వెలికితీతపై సామాజిక నియంత్రణ చాలా ముఖ్యమైనది"

**ప్రశ్న:** భూగర్భ జలాల వినియోగం పై సామాజిక నియంత్రణ అవసరమా? దీని పై నీ అభిప్రాయమేమిటి?

**31.** భారతదేశం పై ప్రపంచీకరణ ప్రభావమెట్టిది?

**(Or)**

సమాజాలన్నింటికీ పర్యావరణం చాలా కీలకమైనది. వివరించండి?

**32.** ప్రక్క పట్టిక ఆధారంగా క్రింది ప్రశ్నలకు జవాబులిమ్ము.

i) భారతదేశ తలసరి ఆదాయం ఎంత?

ii) ఏ దేశం HDIలో మంచి స్థానం లో ఉంది?

iii) ఊహించిన పాఠశాల వయస్సు అనగానేమి?

iv) అతి ఎక్కువ ఆయుః ప్రమాణం గల దేశం ఏది?

*2013 లో భారతదేశం, దాని పొరుగు దేశాలకు సంబంధించిన కొన్ని వివరాలు*

| దేశం | తలసరి ఆదాయం, డాలర్లలో | ఆయు: ప్రమాణం సంవత్సరాలలో | సగటున బడిలో గడిపిన సంవత్సరాలు | పాఠశాల విద్యలో ఉండే సంవత్సరాలు | ప్రపంచ మానవ అభివృద్ధి సూచికలో స్థానం |
|---|---|---|---|---|---|
| శ్రీలంక | 5170 | 75.1 | 9.3 | 12.7 | 92 |
| భారతదేశం | 3285 | 65.8 | 4.4 | 10.7 | 136 |
| పాకిస్తాన్ | 2566 | 65.7 | 4.9 | 7.3 | 146 |
| మయన్మార్ | 1817 | 65.7 | 3.9 | 9.4 | 149 |
| బంగ్లాదేశ్ | 1785 | 69.2 | 4.8 | 8.1 | 146 |
| నేపాల్ | 1137 | 69.1 | 3.2 | 8.9 | 157 |

**(Or)**




ప్రక్క గ్రాఫ్ ను విశ్లేషణ పూర్వకంగా వివరించండి.

**33.** భారత దేశ పటంలో క్రింది వాటిని గుర్తించండి.

i) దక్షిణ భారతదేశంలో ఎత్తైన శిఖరం

ii) గల్ఫ్ ఆఫ్ మన్నార్

iii) భారతదేశం మధ్యగా ప్రవహించే నది

iv) ఉత్కలతీరంలోని సరస్సు.

**(Or)**

i) భారతదేశ రాజధాని

ii) అతి పురాతన పర్వతాలు

iii) భారత హిమాలయాల్లో ఎత్తైన శిఖరం

iv) కుడంకుళం అణువిద్యుత్ కర్మాగారం

# DISTRICT COMMON EXAMINATION BOARD – KADAPA – YSR Dist.

*Action Plan GRAND TEST -1 2019-2020* 30-01-2020

**సాంఘిక శాస్త్రం పేపర్ -1** Day - 39

(తెలుగు మాధ్యమం)

**Class: 10** **Max. Marks: 50** **Time: 2.45Hrs**

**విద్యార్థులకు సూచనలు :**

1. ఈ ప్రశ్న పత్రం లో 4 సెక్షన్లు మరియు 33 ప్రశ్నలుంటాయి.
2. మీకిచ్చిన సమాధాన పత్రాలలోనే అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.
3. నాలుగవ విభాగంలో గల ప్రశ్నలకు అంతర్గత ఎంపిక కలదు.
4. అన్ని ప్రశ్నలకు సమాధానాలు స్పష్టంగా, గుండ్రంగా వ్రాయండి.
5. 2.45 గంటలలో 15ని॥ ప్రశ్న పత్రం చదవడానికి కేటాయించడమైనది.

## Section - I

**సూచనలు: 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి.** 12 X ½ = 6

**2. ప్రతి ప్రశ్నకు ½ మార్కు.**

**1.** క్రింది వాటిలో వేరుగా ఉన్న దానిని గుర్తించండి.

**A.** సిమ్లా **B.** డార్జిలింగ్ **C.** ముస్సోరి **D.** జైపూర్

**2. MGNREGA** ను విస్తరించుము.

**3.** సరియైన వాక్యాన్ని గుర్తించండి.

i) పెరుమట్టి గ్రామపంచాయితి కేరళలో ఉంది.

ii) గోదావరి భారతదేశంలో అతి పెద్ద నది.

**4.** అసంపూర్తిగా ఉన్న జతను పూరించండి.

i) పశ్చిమ కనుమలు : అనైముడి ii) తూర్పు కనుమలు: ____________

**5.** 'బింబెట్కా' ఈ రాష్ట్రంలో కలదు.

**A.** రాజస్థాన్ **B.** మధ్య ప్రదేశ్ **C.** జార్ఖండ్ **D.** మహారాష్ట్ర

**6.** క్రింది వాటిని జతపరుచుము.

| | | |
|---|---|---|
| i) కొంకణ తీరం | ( ) | a) ఒడిశా |
| ii) ఉత్కళ్ తీరం | ( ) | b) కేరళ |
| iii) మలబార్ తీరం | ( ) | c) గోవా |

**7.** మహారాష్ట్రలోని పంచధార పట్టీలో గల ఒక జిల్లాను పేర్కొనండి?

**8.** క్రింది వానిలో తప్పుగా నున్న వాక్యాన్ని సరిచేయండి.

i) WTO ప్రపంచ వాణిజ్యాన్ని నియంత్రిస్తుంది.

ii) దీని ప్రధాన కార్యాలయం న్యూయార్క్ లో గలదు.

**9.** క్రింది వాటిని ఉత్తరం నుండి దక్షిణానికి అమర్చండి.

**A.** చెన్నై **B.** ఢిల్లీ **C.** భోపాల్ **D.** హైదరాబాద్



**10.** 'సైలెంట్ స్ప్రింగ్' యొక్క ప్రధాన అంశమేమి?

**11.** ప్రక్క చిత్రంలో కనిపిస్తున్న కోట పేరేమిటి?

12.  ప్రక్క పటంలో ● గుర్తుచే గుర్తించబడిన నగరమేది?

## Section - II

**సూచనలు: 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి.** **8X1=8**

**2. ప్రతి ప్రశ్నకు 1 మార్కు.**

13. జనాభా నియంత్రణకు ఏవైనా రెండు నినాదాలు రాయండి.

14. బహుళ పంటల సాగు అంటే ఏమిటి?

15.

రెండు దేశాలను పోల్చటం

| దేశం | 2001లో పౌరుల నెలసరి ఆదాయం (రూపాయలలో) | | | | | |
|---|---|---|---|---|---|---|
| | I | II | III | IV | V | సగటు |
| దేశం 'క' | 9500 | 10500 | 9800 | 10000 | 10200 | |
| దేశం 'గ' | 500 | 500 | 500 | 500 | 48000 | |

ఈ రెండు దేశాలలో నీవు ఏ దేశంలో నివసించుటకు ఇష్టపడతావు? ఎందుకు?

16. 'పశ్చిమ విక్షోబాలు' అంటే నీవేమి అర్థం చేసుకున్నావు?

17. "ప్రస్తుతం అనేక రాష్ట్రాలు సేంద్రీయ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను గుర్తిస్తున్నాయి"

**Q:** సేంద్రీయ వ్యవసాయానికి నీవు మద్దతునిస్తావా? ఎందుకు?




18. ప్రక్క పటం ఆధారంగా

ఢిల్లీ గుండా ప్రవహించు నది ఏది?

19. 'కనీస మద్దతు ధర' రైతులకు ఎందుకు అవసరం?

20. పట్టణీకరణ వల్ల కలిగే సమస్యలేవి?

## Section - III

**సూచనలు: 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి.** **8X 2=16**

**2. జవాబును 4 లేదా 5 వాక్యాలలో వ్రాయండి.** **ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.**

21. విమానాశ్రయ నగరం అనగానేమి? అది ఏర్పడుటకు దోహదం చేయు అంశాలేవి?

22. మైదాన ప్రాంతాలు అధిక జన సాంద్రతను కలిగి ఉంటాయి. ఎందుకు?



23. **ప్రక్క పటం ఆధారంగా క్రింది ప్రశ్నలకు జవాబులివ్వండి.**

i) ఏయే రాష్ట్రాల గుండా భారత ప్రామాణిక రేఖాంశం పోతున్నది?

ii) భారత దేశం తూర్పు, పడమరల దూరం ఎంత?

24. పర్యావరణ పరిరక్షణలో అడవుల పాత్రను అంచనా వేయుము?

25. తక్కువ లింగ నిష్పత్తి వలన సమాజం పై కలిగే ప్రభావాలేవి?

26. భూగోళం వేడెక్కుటకు గల కారణాలేవి?

27. 'నీటి ఎద్దటిని ' తెలియచేయు ఒక పోస్టర్ ను తయారు చేయండి.

28. ప్రక్క గ్రాఫ్ ను విశ్లేషిస్తూ 4 వాక్యాలు రాయండి.



## Section - IV 5X 4=20

**సూచనలు: అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి. సమాధానం 8 లేక 10 వాక్యాలలో వ్రాయండి.**

**ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక కలదు. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.**

**29.** సేవారంగం ఇతర రంగాలకంటే ఎలా భిన్నమైనది?

**(Or)**

భారత దేశ ఋతుపవన వ్యవస్థను వర్ణించండి?

**30.** భూ ఉత్పాదకతను పెంచుటకు ఎటువంటి చర్యలను తీసుకోవాలో వివరించండి?

**(Or)**

భారత ప్రభుత్వము విదేశీ వాణిజ్యం మరియు విదేశీ పెట్టుబడులకై ఆంక్షలను ఎందుకు విధించాల్సి వచ్చింది.?

1990 తరువాత ఈ ఆంక్షలను ఎందుకు సడలించాల్సి వచ్చింది?

**31.** "వలస వెళ్ళిన కుటుంబములోని అధిక శాతం పిల్లలు మధ్యలో బడి మానివేస్తున్నారు"

**ప్రశ్న:** దీన్ని నీవు అంగీకరిస్తావా? నీ వ్యాఖ్యను వివరించండి?

**(Or)**

సరిపడా ఆహారం ఉంటే ఎవరూ ఉండవలసిన దానికంటే తక్కువ బరువు గాని, తక్కువ ఎత్తుగాని ఉండరు. తక్కువ బరువు, తక్కువ ఎత్తు ఉన్నవారు పోషకాహార సమస్యకు గురైనారని అంటాం. కాని ఆకలికి గురైనారని చెప్పటం సరైనదని నా అభిప్రాయం.

**ప్రశ్న:** పై వాక్యతో నీవు ఏకిభవిస్తావా? దీని పై నీ స్పందన ఏమిటి?

**32. ప్రక్క పట్టిక ఆధారంగా క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

**i)** ఏఏ పనులు స్త్రీలు మాత్రమే చేస్తారు?

**ii)** ఏ పనులు పురుషులు మాత్రమే చేస్తారు?

**iii)** ఏ పనులకు స్త్రీలు ఎక్కువ కూలి పొందుతున్నారు?

**iv)** స్త్రీ పురుషులు మధ్య వేతన వ్యత్యాసానికి కారణమేమిటి?

డిసెంబరు 2011లో వివిధ వ్యవసాయ పనులకు ఆంధ్రప్రదేశ్‌లో రోజువారీ కూలి రేట్లు (రూపాయలలో)

| కార్మికులు | దున్నటం | విత్తటం | కలుపు తీయటం | నాట్లు వేయటం | కోత | పోత | నూర్పిడి | పత్తి ఏరడం |
|---|---|---|---|---|---|---|---|---|
| పురుషులు | 214 | 197 | 215 | - | 164 | 168 | 152 | - |
| స్త్రీలు | - | 152 | 130 | 143 | 126 | 124 | 118 | 136 |

**(Or)**

**ప్రక్క పట్టిక ఆధారంగా క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

2013 లో భారతదేశం, దాని పొరుగు దేశాలకు సంబంధించిన కొన్ని వివరాలు

| దేశం | తలసరి ఆదాయం, డాలర్లలో | ఆయు: ప్రమాణం సంవత్సరాలలో | సగటున బడిలో గడిపిన సంవత్సరాలు | పాఠశాల విద్యలో ఉండే సంవత్సరాలు | ప్రపంచ మానవ అభివృద్ధి సూచికలో స్థానం |
|---|---|---|---|---|---|
| శ్రీలంక | 5170 | 75.1 | 9.3 | 12.7 | 92 |
| భారతదేశం | 3285 | 65.8 | 4.4 | 10.7 | 136 |
| పాకిస్తాన్ | 2566 | 65.7 | 4.9 | 7.3 | 146 |
| మయన్మార్ | 1817 | 65.7 | 3.9 | 9.4 | 149 |
| బంగ్లాదేశ్ | 1785 | 69.2 | 4.8 | 8.1 | 146 |
| నేపాల్ | 1137 | 69.1 | 3.2 | 8.9 | 157 |

**i)** మానవాభివృద్ధి సూచికలో అత్యున్నత స్థానం పొందిన దేశమేది?

**ii)** ఏ రెండు దేశాలు ఒకే విధమైన జీవన ఆయుర్ధాయం కలిగి ఉన్నాయి?

**iii)** సగటు పాఠశాల వయస్సు అనగానేమి?

**iv)** తలసరి ఆదాయాన్ని అమెరికన్ డాలర్లలోనే ఎందుకు లెక్కిస్తారు?

**33.** భారత దేశ పటంలో క్రింది వాటిని గుర్తించండి.

**i)** భారత్ లోని ఏకైక ఎడారి

**ii)** భారతదేశములో ఎత్తైన శిఖరం

**iii)** చోటా నాగ్ పూర్ పీఠ భూమి

**iv)** హిమాచల్ ప్రదేశ్ రాజధాని

**(Or)**

**i)** భారత దేశంలో అతిపొడవైన నది

**ii)** ఎక్కువ జనాభా గల రాష్ట్రం

**iii)** ఫోర్డ్ మోటార్స్ కర్మాగారం గల నగరం

**iv)** మధ్యాహ్న భోజన పథకం అమలుచేసిన మొదటి రాష్ట్రం

This Question paper edited by Sri *Madithati Narasimha Reddy*, H.M, ZPHS, Sambepalli.
Prepared by Sri D. Siva Reddy, SA(Social), ZPHS, Sambepalli.

*Action Plan Grand Test-2 2019-2020*

19-02-2020

# SOCIAL STUDIES Paper-II

(Telugu Medium)

Day-55

**Class: 10** | **Max. Marks: 50** | **Time: 2.45Hrs**

**విద్యార్థులకు సూచనలు :**

1. ఈ ప్రశ్న పత్రం లో 4 సెక్షన్లు మరియు 33 ప్రశ్నలుంటాయి.
2. మీకిచ్చిన సమాధాన పత్రాలలోనే అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.
3. నాలుగవ విభాగంలో గల ప్రశ్నలకు అంతర్గత ఎంపిక కలదు.
4. అన్ని ప్రశ్నలకు సమాధానాలు స్పష్టంగా, గుండ్రంగా వ్రాయండి.
5. 2.45 గంటలలో 15ని॥ ప్రశ్న పత్రం చదవడానికి కేటాయించడమైనది

## Section - I

**సూచనలు: 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి. ప్రతి ప్రశ్నకు ½ మార్కు.** 12 X ½ = 6

**1.** 1. త్రైపాక్షిక సంధి (ఒప్పందం) లో సభ్య దేశం కానిదేది?

**ఎ)** బ్రిటన్ **బి)** అమెరికా **సి)** ఫ్రాన్స్ **డి)** రష్యా

**2.** కింది వాటిలో సరైన వాక్యాన్ని ఎంపిక చేయండి?

ఎ) యు.ఎస్.ఎస్.ఆర్ 1924 లో ఏర్పడింది.

బి) గ్రెగేరియన్ క్యాలెండర్ జూలియన్ క్యాలెండర్ కంటే 15 రోజులు ముందు ఉంటుంది.

**3.** అసంపూర్తిగా ఉన్న జతను పూరించండి.

ఎ) సన్ యట్ సేన్ : చైనా బి) F.D. రూజ్‌వెల్ట్:__________

**4.** భారత జాతీయోద్యమంలో మొదటి వ్యక్తిగత సత్యాగ్రహి ఎవరు?

**5.** ఆదేశిక సూత్రాలకు ఒక ఉదాహరణ ఇవ్వండి?

**6.** కింది వాటిని కాలక్రమానుగతంగా అమర్చండి.

**a)** హిందీ వ్యతిరేక ఆందోళన ఉద్యమం. **b)** SRC **c)** మొదటి పంచవర్ష ప్రణాళిక **d)** హరిత విప్లవం.

**7.** కింది వాటిలో వేరుగా ఉన్న దానిని గుర్తించండి.

**i)** ఇందిరా గాంధీ **ii)** విపి సింగ్ **iii)** నీలం సంజీవ రెడ్డి **iv)** పివి నరసింహారావు

**8.** కిందివాటిలో తప్పుగానున్న వాక్యాన్ని సరిచేయండి.

**i)** గరీబి హఠావో నినాదాన్ని ఇందిరా గాంధీ ఇచ్చారు

**ii)** ఆర్టికల్ 352, రాష్ట్రపతిపాలన విధించడానికి సంబంధించినది.



**9.** ఇచ్చిన చిత్రంలోని వ్యక్తి పేరేమిటి?

**10.** NALSAను విస్తరించుము.

**11.** కింది వాటిని జతపరుచుము. .

| | |
|---|---|
| **i)** పోలెండ్ | **ఎ)** బెల్ గ్రేడ్ |
| **ii)** యుగోస్లేవియా | **బి)** మాస్కో |
| **iii)** రష్యా | **సి)** వార్సా |

**a)** i-a, ii-b, iii-c **b)** i-b, ii-c, iii-a **c)** i-c, ii-a, iii-b **d)** i-c, ii-b, iii-a

**12.** నర్మదా నదీ పరీవాహక ప్రాంతం ఏయే రాష్ట్రాల్లో విస్తరించి ఉంది?



## Section - II

**సూచనలు: 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి. 2. ప్రతి ప్రశ్నకు 1 మార్కు.** **8X1=8**

**13.** పర్యావరణ పరిరక్షణ కై రెండు నినాదాలను పేర్కొనుము?




**14.** ఇచ్చిన చిత్రం మనకు దేనిని తెలియజేస్తుంది?

**15.** UNO యొక్క ప్రస్తుత ప్రధాన కార్యదర్శి ఎవరు?

**16.** వియత్నాం యొక్క ప్రధాన వనరులేవి?

**17.** "ఈ యుద్ధం ద్వారా ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన దేశంగా అవతరించాము"

**Q:** ఈ మాటలు ఎవరివి?




**18.** ఇచ్చిన పటం ఆధారంగా, నైజీరియాను మూడు భాగాలుగా విభజిస్తున్న నది ఏది?

**19.** వెర్సైల్ సంధి షరతులలో ఏవైనా రెండింటిని పేర్కొనండి?

**20.** ఆర్థిక మాంద్యమును నిర్వచించుము?

## Section - III

**సూచనలు: 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి.** **8X 2=16**

**2. జవాబును 4 లేదా 5 వాక్యాలలో వ్రాయండి. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.**

**21.** సమాచార హక్కు చట్టంలో మీకు నచ్చిన అంశాలేవి?




**22.** ఇచ్చిన మ్యాప్ ఆధారంగా, ఈ క్రింది ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.

**i)** జపాన్ ఏ దేశాలను ఆక్రమించలేదు?

**ii)** భారత దేశం జపాన్ నియంత్రణలో ఉందా?

**23.** భారత రాజ్యాంగ మౌళిక సూత్రాలేవి?

**24.** UNO యొక్క లక్ష్యాలను పేర్కొనండి?

**25.** ఎన్టీఆర్ గొప్పతనమెట్టిది ?

**26.** 42 వ రాజ్యాంగ సవరణ లోని ముఖ్యాంశాలేవి?

**27.** లోకదాలత్ యొక్క ప్రయోజనా లేవి ?




**28.** ఇచ్చిన గ్రాఫ్ ఆధారంగా, ఈ క్రింది ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.

**i)** ఏ దశాబ్దంలో యూరోపియన్ దేశాలు ఆయుధాలకై ఎక్కువ ఖర్చు చేశాయి?

**ii)** ప్రక్క ఉన్న బార్ గ్రాఫ్ లో నీవు పరిశీలించిన అంశాలేవి?

## Section - IV

**సూచనలు: అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి. సమాధానం 8 లేక 10 వాక్యాలలో వ్రాయండి.**

**ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక కలదు. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు** **5X 4=20**

**29.** 20 వ శతాబ్దం మొదటి భాగంలో ప్రపంచ యుద్ధం యొక్క ప్రభావాలను తెల్పుము?

**(Or)**

భారత విభజనకు దారితీసిన వివిధ కారణాలేవి?

**30.** " "వియత్నాంలో ఫ్రెంచ్ పాలకులు తమ పాలనను పొగుడుతూ పాఠ్యాం శాలను రూపొందించారు. అయితే వియత్నాం టీచర్లు దీనిని విమర్శిస్తూ విద్యార్థులకు బోధించేవారు. ఉన్నత ఉద్యోగాలలో వియత్నామీయులను నియమించకపోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. దేశభక్తి భావాలతో ప్రేరితులైన విద్యార్థులు దేశ ప్రయోజనాలు కాపాడటం విద్యావంతుల కర్తవ్యమని విశ్వసించారు. "

ప్ర: స్వాతంత్ర్య పోరాటాలలో "విద్య ప్రధాన భూమిక పోషిస్తుందన్న భావనతో నీవు ఏకీభవిస్తావా? నీ అభిప్రాయాలను తెలుపుము?

**(Or)**

ఒక ప్రసిద్ధ ప్రసంగంలో "పేదలకు ఖర్చు చేసే ప్రతి రూపాయిలో కనీసం 15 పైసలు కూడా లబ్ధిదారులకు చేరడం లేదు" అని ఒక బహిరంగ సభలో ప్రధాని రాజీవ్ గాంధీగారు వాపోయారు.."

ప్ర: పై వాఖ్య తో నీవు ఏకీభవిస్తావా? దానిపై మీ అభిప్రాయమును వ్యక్తీకరించుము.

**31.** ప్రపంచంలో శాంతిని పరిరక్షించడంలో UNO పాత్ర ఎట్టిది?

**(Or)**

ఇటీవల మన దేశంలో జరిగిన ఏదైనా ఒక సామాజిక ఉద్యమం గురించి రాయండి.

**32.**




**ప్రక్క కాలనిర్ణయ పట్టిక ఆధారంగా క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

**a)** రష్యన్ విప్లవం ఎప్పుడు జరిగింది?

**b)** వర్సైల్స్ నగరం ఏ దేశంలో కలదు?

**c)** 1919లో జరిగిన ముఖ్య సంఘటనలేవి?

**d)** 1945 ఆగష్టులో మిత్ర రాజ్యాలకు లొంగిపోయిన దేశమేది?

**(Or)**




**ఇచ్చిన సమాచారం ఆధారంగా క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి**

**a)** మూడు సంకీర్ణ ప్రభుత్వాలలో భాగస్వామిగా గల పార్టీ ఏది?

**b)** AIADMKని విస్తరించుము.

**c)** 1996-98 లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి మద్దతును ఇచ్చిన పార్టీలేవీ?

**d)** NDA పాలనా కాలంలో (1998-2004) ప్రధానిగా పనిచేసిందెవరు?

**33. ప్రపంచ పటంలో క్రింది వాటిని గుర్తించండి.**

**A.** IMF ప్రధాన కేంద్రం
**B.** సూయజ్ కాలువను జాతీయం చేసిన దేశం
**C.** ఆగ్నేయ ఆసియాలో ఫ్రెంచ్ వారి వలస
**D.** నాజీ దేశం

**(Or)**

**A.** యూదుల వాగ్దాన భూమి
**B.** UNO యొక్క ప్రధాన కార్యాలయం
**C.** ఆర్థిక మాంద్యం నుండి తప్పించుకున్న దేశం
**D.** ఫాసిస్ట్ దేశం

This question paper edited by ***Sri Madithati Narasimha Reddy***, H.M, ZPHS, Sambepalli.
Prepared by Sri **D. Siva Reddy,** SA, Social, ZPHS, Sambepalli.

www.bestsocialteacher.com

*Action Plan Model Question Paper 2019-2020*

# SOCIAL STUDIES Paper-II

**05-02-2020**

**(Telugu Medium)**

**Day-44**

**Class: 10** **Max. Marks: 50** **Time: 2.45Hrs**

---

**విద్యార్థులకు సూచనలు :**

1. ఈ ప్రశ్న పత్రం లో 4 సెక్షన్లు మరియు 33 ప్రశ్నలుంటాయి.
2. మీకిచ్చిన సమాధాన పత్రాలలోనే అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.
3. నాలుగవ విభాగంలో గల ప్రశ్నలకు అంతర్గత ఎంపిక కలదు.
4. అన్ని ప్రశ్నలకు సమాధానాలు స్పష్టంగా, గుండ్రంగా వ్రాయండి.
5. 2.45 గంటలలో 15నిll ప్రశ్న పత్రం చదవడానికి కేటాయించడమైనది.

---

## Section - I

**సూచనలు: 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి. ప్రతి ప్రశ్నకు ½ మార్కు.** **12 X ½ = 6**

1. త్రైపాక్షిక కూటమిలో సభ్య దేశం కానిది?

   a) రష్యా b) బ్రిటన్ c) ఫ్రాన్స్ d) జర్మనీ

2. క్రింది దేశాల్ని తూర్పు నుండి పడమరకు అమర్చండి.

   a) రష్యా b) పోలెండ్ c) ఫ్రాన్స్ d) జర్మనీ

3. అధునిక చైనా జాతి పిత ఎవరు?

4. క్రింది వానిలో సరికాని వాక్యాన్ని గుర్తించండి.

   i) విన్ స్టన్ చర్చిల్ లేబర్ పార్టీకి చెందిన వాడు.

   ii) కమ్యూనిస్ట్ పార్టీ రెండవ ప్రపంచ యుద్ధంలో బ్రిటన్ కు మద్దతిచ్చింది.

5. ప్రస్తుత ఐక్య రాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఎవరు?

6. క్రింద ఇవ్వబడిన అసంపూరిత జతను పూరించండి.

   భారతదేశ మొదటి రాష్ట్రపతి : డా రాజేంద్ర ప్రసాద్

   భారత ప్రథమ న్యాయశాఖ మంత్రి: ______________?



7. ప్రాథమిక హక్కు కు ఒక ఉదాహరణనిమ్ము?

8. SALTను విస్తరించుము?

9. ప్రక్క చిత్రంలోని జంతువు పేరేమిటి?

10. 


    ప్రక్క చిత్రములోని ముఖ్యమైన ప్రాజెక్టులు ఏవి?

11. క్రింది వానిలో తప్పుగానున్న వాక్యాన్ని సరిచేయండి.

    i) సమాచార హక్కు చట్టం 2005లో చేయబడింది.

    ii) సాయుధ దళాల ప్రత్యేకాధికారాల చట్టం 1954లో చేయబడింది.

www.dcebkadapa.in

12. క్రింది పధానమంత్రుల్ని కాలక్రమంలో అమర్చండి.

    a) రాజీవ్ గాంధీ b) V.P. సింగ్ c) మొరార్జీ దేశాయ్ d) P.V.నరసింహారావు

www.bestsocialteacher.com

www.bestsocialteacher.com

## Section - II

**సూచనలు: 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి.** **8X1=8**

**2. ప్రతి ప్రశ్నకు 1 మార్కు.**

**13.** 42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ ప్రవేశికకు చేర్చిన పదాలు ఏవి?

**14.** "భలమైన జాతికి మాత్రమే ఈ ప్రపంచాన్ని పాలించే హక్కు ఉంది"

ప్రశ్న: ఇది న్యాయమేనా? దీనికి నీ సమాధానమేమిటి?

**15.** ప్రక్క చిత్రం లోని వ్యక్తిని గురించి రెండువాక్యాలు రాయండి?



**16.** పర్యావరణ పరిరక్షణకై కొన్ని నినాదాలు రాయండి?

**17.** క్రింది వాటిని జతపరచండి.

| | | |
|---|---|---|
| **(A)** హిందీ వ్యతిరేక ఉద్యమం | (   ) | **(i)** జవహర్ లాల్ నెహ్రూ |
| **(B)** భాక్రానంగల్ డ్యాం | (   ) | **(ii)** ఇందిరాగాంధీ |
| **(C)** రాజభరణాల రద్దు | (   ) | **(iii)** లాల్ బహదూర్ శాస్త్రి |

**18.** ప్రక్కనున్న పటం ఏదేశానికి చెందినది?




**19.** రాయల్ నౌకాదళం సమ్మెకాలం (1946) లో వారి డిమాండ్లు ఏవి?

**20.** NALSA యొక్క ముఖ్య ఉద్దేశ్య మేమిటి? అణ్వాయుధాలను తగ్గించుటకు రెండు నినాదాలు రాయండి?

## Section - III

**సూచనలు: 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి.** **8X 2=16**

**2. జవాబును 4 లేదా 5 వాక్యాలలో వ్రాయండి.** **ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.**

**21.** ఐక్య రాజ్య సమితి యొక్క లక్ష్యాలు ఏవి?

**22.** సుభాష్ చంద్రబోస్ యొక్క గొప్పతనమెట్టిది?

**23.**




**క్రింది ప్రశ్నలకు ప్రక్క పటం ఆధారంగా జవాబులు రాయండి.**

**a)** మంగోలియా జపాన్ ఆధీనములో ఉందా?

**b)** జపాన్ కు పశ్చిమాన ఉన్న దేశమేది?

**24.** భారత రాజ్యాంగం యొక్క విశిష్ట లక్షణాలేవి?

**25.** సమాచార హక్కు చట్టమునకు గల మినహాయింపులేవి?

**26.** ఫ్రెంచ్ వారు వియత్నాంలో రైల్వేలు, కాలువల్ని ఎందుకు అభివృద్ధి చేశారు?

**27.** భారత్, బంగ్లాదేశ్ మధ్య గల వివాదాలేవి?

**28. క్రింది ప్రశ్నలకు ప్రక్క గ్రాఫ్ ఆధారంగా జవాబులు రాయండి.**

**i)** ప్రక్కనున్న బార్ గ్రాఫ్ ఏమి తెలియచేస్తున్నది?

**ii)** 1914లో సైనిక వ్యయం ఎంత?




www.bestsocialteacher.com

## Section - IV                                                    5X 4=20

**సూచనలు: అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి. సమాధానం 8 లేక 10 వాక్యాలలో వ్రాయండి.**

**ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక కలదు. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.**

**29.** 20వ శతాబ్దం మధ్య భాగంలో ప్రపంచ యుద్ధాల ప్రభావాన్ని వివరించుము?

**(లేదా)**

భారత దేశ విభజనకు గల కారణాలేవి?

**30.** "భారత ప్రభుత్వము ఎన్ని ప్రయత్నాలు, పథకాలు చేపడుతున్నప్పటికీ వాటి పూర్తి ప్రయోజనాలు నిజమైన లబ్దిదారులకు చేరటము లేదు"

**ప్రశ్న:** దీన్ని నీవు అంగీకరిస్తావా? నీ దృక్పథంను వివరించండి.

**(లేదా)**

"1970వ దశకంలో అనేక మంది అమెరికన్ సైనికులు వియత్నాము నుండి తిరిగి స్వదేశానికి వచ్చారు. ఆమెరికాను ఏ మాత్రము ఎదుర్కోలేని అమాయక వియత్నామీయుల పై బాంబుల వర్షం కురిపించడం పట్ల వీరికి అనేక అనుమానాలు కలిగాయి."

**ప్రశ్న:** వియత్నాం ప్రజలపై అమెరికా చేసిన యుద్ధం న్యాయమైనదేనా? నీ అభిప్రాయాన్ని వివరించుము?

**31.** ఇటీవల కాలంలో భారతదేశంలో జరిగిన ఏదైనా ఒక సామాజిక ఉద్యమం గురించి రాయండి?

**(లేదా)**

ఐక్య రాజ్య సమితి ప్రపంచ శాంతి పరిరక్షణకు ఎలా తోడ్పడుచున్నది?

**32.**




*అమెరికా, రష్యాల వద్ద అణ్వాయుధ నిల్వలు*

**ప్రక్క గ్రాఫ్ ఆధారంగా క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి**

**a)** ప్రక్క గ్రాఫ్ ఏమి తెలియచేస్తున్నది?

**b)** ఎందుకు పై రెండు దేశాలు అణ్వాయుధాలు తయారు చేశాయి?

**c)** ఏ దేశం ఎక్కువ సంఖ్యలో అణ్వాయుధాలు కలిగి ఉంది?

**d)** ఏ దశాబ్దంలో రష్యా ఎక్కువ అణ్వాయుధాలు తయారుచేసింది?

**(లేదా)**




**ప్రక్క సమాచారం ఆధారంగా క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి**

**a)** 1996 ఎన్నికలలో గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన పార్టీ?

**b)** నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వ కాలంలో పనిచేసిన ప్రధానమంత్రులెవరు?

**c)** ప్రక్కన తెలిపిన 3 ప్రభుత్వాలలో అధికారాన్ని పంచుకున్న పార్టీ?

**d)** నేషనల్ ఫ్రంట్ అధికారంలో ఉన్న కాలం?

**33. ప్రపంచపటంలో క్రింది దేశాల్ని గుర్తించుము.**

**A.** ఐక్య రాజ్య సమితి ప్రధాన కార్యాలయం

**B.** ఫాసిస్ట్ దేశం

**C.** ఆర్థిక మాంద్యం నుండి తప్పించుకున్న దేశం

**D.** భూ పరివేష్టిత సముద్రం

www.dcebkadapa.in

**(లేదా)**

**A.** దక్షిణాసియాలోని ఫ్రెంచ్ వలస రాజ్యం

**B.** అంతర్జాతీయ న్యాయ స్థానం

**C.** ఆర్థిక మాంద్యం వల్ల ఘోరంగా దెబ్బతిన్న దేశం

**D.** ఆఫ్రికా లోని బ్రిటీష్ వారి ఒక వలస రాజ్యం

This question paper edited by *Sri Madithati Narasimha Reddy*, H.M, ZPHS, Sambepalli.
Prepared by Sri **D. Siva Reddy,** SA, Social, ZPHS, Sambepalli.

# DISTRICT COMMON EXAMINATION BOARD – KADAPA – YSR Dist.

*Action Plan Model Question Paper 2019-2020* 07-01-2020

## సాంఘిక శాస్త్రం పేపర్ -1

Day - 28

(తెలుగు మాధ్యమం)

**Class: 10** **Max. Marks: 50** **Time: 2.45Hrs**

**విద్యార్థులకు సూచనలు :**

1. ఈ ప్రశ్న పత్రం లో 4 సెక్షన్లు మరియు 33 ప్రశ్నలుంటాయి.
2. మీకిచ్చిన సమాధాన పత్రాలలోనే అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.
3. నాలుగవ విభాగంలో గల ప్రశ్నలకు అంతర్గత ఎంపిక కలదు.
4. అన్ని ప్రశ్నలకు సమాధానాలు స్పష్టంగా, గుండ్రంగా వ్రాయండి.
5. 2.45 గంటలలో 15ని॥ ప్రశ్న పత్రం చదవడానికి కేటాయించడమైనది.

## Section - I

**సూచనలు: 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి.** **12 X ½ = 6**

**2. ప్రతి ప్రశ్నకు ½ మార్కు.**

1. ముతక ధాన్యాలకు ఉదాహరణలివ్వండి?

**2.** ఇది 100% సేంద్రీయ వ్యవసాయ రాష్ట్రము.

**A)** గోవా **B)** సిక్కిం **C)** ఉత్తరాఖండ్ **D)** మణిపూర్

**3.** ఈ చిత్రం ఏ ఉద్యమమును ప్రతిబింబిస్తున్నది?



**4.** క్రింది వానిని జతపరుచుము.

**a)** ఇన్ఫోసిస్ **i)** మందులు

**b)** రాన్ బాక్సి **ii)** సాంకేతిక పరిజ్ఞానం

**c)** టాటా మోటార్స్ **iii)** వాహనాలు

**5.** క్రింది వానిలో సరియైన వాక్యాన్ని కనుగొనుము?

**i)** సైలెంట్ స్ప్రింగ్ పుస్తకాన్ని రాచెల్ కార్సన్ వ్రాశాడు.

**ii)** ఈ పుస్తకం ఎండోసల్ఫాన్ ప్రభావంను తెల్పుతుంది.

**6.** "ఒకవేళ మేము అడవి మీద హక్కులు కోల్పోతే మాకు కేవలము మిగిలేది పార, పలుగు మాత్రమే"

**ప్రశ్న:** దీనిని ఎవరు చెప్పారు?

**7.** క్రింద ఖాళీగా ఉన్న జతను పూరించండి.

**i)** ధారవి : ముంబాయి **ii)** బంజారాహిల్స్: ?

**8.** NBA విస్తరించుము.?

**9.** క్రింది వాక్యాన్ని సరిచేయండి.

'మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసిన తొలి రాష్ట్రం కేరళ



**10.** కేరళ రాష్ట్రమును ఇండియా పటం నందు గుర్తించుము.

**11.** అంత్యోదయ కార్డ్ ఎవరు పొందుతారు?

**12.** క్రింది వానిలో వేరుగా నున్న దాన్ని గుర్తించుము.

**a)** హైదరాబాద్ **b)** చెన్నయ్ **c)** భోపాల్ **d)** అహమ్మదాబాద్

## Section - II

**సూచనలు: 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి.** **8X1=8**

**2. ప్రతి ప్రశ్నకు 1 మార్కు.**

**13.** ప్రపంచీకరణ లోని ముఖ్యమైన అంశాలేవి?

**14.** "నేను ప్రజలు తిండి లేక పాములీ్న, గడ్డిని తినటం చూశాను. నా ఇద్దరు చెల్లెల్లను మరియు సోదరుని కోల్పోయాను."

**ప్రశ్న:** పై వాక్యము దేని గురించి తెలియచేస్తున్నది.

**15.** ప్రస్తుత పరిస్థితులలో సేంద్రియ వ్యవసాయం అవసరం గురించి రెండు వాక్యాలు రాయండి.

**16.** పర్యావరణ పరిరక్షణ కై రెండు నినాదాలు రాయండి.

**17.** 

ఈ చిత్రం ఆధారంగా ఒక శీర్షికను వ్రాయండి.

**18.** కనీస మద్దతు ధర అంటే ఏమిటి?

**19.** ఉత్పత్తి కారకాలు గురించి వ్రాయండి.

**20.** ఈ పటం ఏమి తెలియచేస్తుంది?



## Section - III

**సూచనలు: 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి.** **8X 2=16**

**2. జవాబును 4 లేదా 5 వాక్యాలలో వ్రాయండి. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.**

**21.**

[redacted] డిసెంబరు 2011లో వివిధ వ్యవసాయ పనులకు ఆంధ్రప్రదేశ్‌లో రోజువారీ కూలి రేట్లు (రూపాయలలో)

| కార్మికులు | దున్నటం | విత్తటం | కలుపు తీయటం | నాట్లు వేయటం | కోత | పోత | నూర్పిడి | పత్తి ఏరడం |
|---|---|---|---|---|---|---|---|---|
| పురుషులు | 214 | 197 | 215 | - | 164 | 168 | 152 | - |
| స్త్రీలు | - | 152 | 130 | 143 | 126 | 124 | 118 | 136 |

**పై పట్టిక ఆధారంగా క్రింది ప్రశ్నలకు జవాబులివ్వండి.**

**i)** కేవలం స్త్రీలు మాత్రమే చేసే పనులు ఏవి?

**ii)** పురుషులు కంటే స్త్రీలకు ఎందుకు తక్కువ కూలి ఇస్తున్నారు?

**22.** బహుళజాతి సంస్థలు ఇతర సంస్థలకంటే భిన్నమైనవి. ఎలా?

**23.** బహుళ పంటల సాగు యొక్క ప్రయోజనాలేవి?

**24.** భారతదేశ చిత్తుపటం గీచి అందులో 1943 లో బెంగాల్ కరువు వల్ల ప్రభావితమైన ప్రాంతాన్ని గుర్తించండి?

**25.** ఈ పిరమిడ్ నుంచి నీవేమి గ్రహించావు?




**26.** ఎండోసల్ఫాన్ వినియోగం జీవించే స్వేచ్ఛా హక్కుకు ఎలా ఆటంకం కలిగిస్తుంది?

**27.** విదేశీ వాణిజ్య సరళీకరణను నీవు ఎలా అర్థము చేసుకుంటావు?

**28.** గ్రాఫ్ ఆధారంగా క్రింది ప్రశ్నలకు జవాబులివ్వండి.

**i)** ఏ రాష్ట్రాలు ప్రజాపంపిణీ వ్యవస్థ పనితీరులో అద్భుత పనితీరును కనబరుస్తున్నాయి.?

**ii)** గోధుమను ప్రధాన ఆహారంగా గల రాష్ట్రాలేవి?




## Section - IV

**5X 4=20**

**సూచనలు: అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి. సమాధానం 8 లేక 10 వాక్యాలలో వ్రాయండి.**

**ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక కలదు. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.**

**29.** "ప్రపంచీకరణ ప్రభావం అంతటా ఒకేవిధంగా లేదు" వివరించండి.

**(Or)**

మీ ప్రాంతంలోని ఏదైనా ఒక వ్యవసాయేతర కార్యకలాపంను గురించి వ్రాయండి.

**30.** "అడవి మాకు అప్పు ఇస్తుంది. కష్ట సమయాల్లో మేము అడవిలోకి వెళతాం. మా ఇళ్ళు అటవీ కలపతో నిర్మించుకుంటాం."

**ప్రశ్న:** భావా మహాలియాతో నీవు ఏకీభవిస్తావా?అయితే మీ అభిప్రాయం ను తెలియచేయండి?

**(Or)**

"ఆహార భద్రతా చట్టం 2013 వల్ల ఆహార ధాన్యాలు పొందుట చట్టబద్ధమైనది. దేశంలో 2/3 వంతు జనాభాకు ఈ చట్టం వర్తిస్తుంది. ఈ చట్టం ప్రకారం పేదవారు PDS ద్వారా ప్రతినెల 5Kg ధాన్యాలు పొందుతారు."

**ప్రశ్న:** ఆహార భద్రతా చట్టం పేదలకు వరం. దీనిపై నీ వాఖ్య ఏమిటి?

**31.** ఆహార భద్రత పై ఒక కరపత్రం తయారుచేయండి.

**(Or)**

“స్థానిక సమాజాల జీవనోపాదికి, జీవితాలకు పర్యావరణం చాలా కీలకమైనది. వారి జీవన సరళి, సంతోషము పర్యావరణంతో ముడిపడిఉంటుంది. వివరించండి?

**32.** సుస్థిరాభివృద్ధి కొరకు ప్రభుత్వాలు ఏవిధంగా ప్రయత్నిస్తున్నాయి?

**(Or)**

మితిమీరిన సహజ వనరుల వినియోగం భవిష్యత్ అభివృద్ధి పై విభిన్నమైన ప్రభావం చూపుతుంది. దీన్ని నీవు అంగీకరిస్తావా?

**33.** భారత దేశ పటంలో క్రింది వాటిని గుర్తించండి.

**i)** చిప్కో ఉద్యమ రాష్ట్రం
**ii)** నర్మదా ఆనకట్ట
**iii)** ఢిల్లీ
**iv)** జాతీయ పోషకాహార సంస్థ గల నగరం

**(Or)**

**i)** ఫోర్డ్ మోటార్స్ కర్మాగారం గల నగరం
**ii)** ఎండోసల్ఫాన్ ప్రభావిత రాష్ట్రం
**iii)** భిలాస్ పూర్
**iv)** అస్సాం

This Question paper edited by **Sri *Madithati Narasimha Reddy***, H.M, ZPHS, Sambepalli.
Prepared by Sri D. Siva Reddy, SA(Social), ZPHS, Sambepalli.

www.dcebkadapa.in



# DISTRICT COMMON EXAMINATION BOARD – KADAPA – YSR Dist.

*Action Plan Model Question Paper 2019-2020*

## SOCIAL STUDIES Paper-II

23-01-2020

(English Medium)

Day-33

**Class: 10** **Max. Marks: 50** **Time: 2.45Hrs**

**విద్యార్థులకు సూచనలు :**

1. ఈ ప్రశ్న పత్రం లో 4 సెక్షన్లు మరియు 33 ప్రశ్నలుంటాయి.
2. మీకిచ్చిన సమాధాన పత్రాలలోనే అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.
3. నాలుగవ విభాగంలో గల ప్రశ్నలకు అంతర్గత ఎంపిక కలదు.
4. అన్ని ప్రశ్నలకు సమాధానాలు స్పష్టంగా, గుండ్రంగా వ్రాయండి.
5. 2.45 గంటలలో 15ని॥ ప్రశ్న పత్రం చదవడానికి కేటాయించడమైనది.

### Section - I

**సూచనలు: 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయాలి.** **12 X ½ = 6**

**2. ప్రతి ప్రశ్నకు ½ మార్కు.**

**1.** భారత దేశంలో టెలీకమ్యూనికేషన్ విప్లవానికి ఆద్యుడు?

a) ఇందిరా గాంధీ b) రాజీవ్ గాంధీ c) దేవెగౌడ d) VP సింగ్

**2.** క్రింది వాక్యాన్ని సరిచేయుము.

బంగ్లాదేశ్ యుద్ధము 1981లో చైనాతో జరిగింది.

**3.** క్రింద ఇవ్వబడిన అసంపూరిత జతను పూరించండి.

తాష్కెంట్ ఒప్పందం - లాల్ బహదూర్ శాస్త్రి

సిమ్లా ఒప్పందం -

**4.** క్రింది వాటిని జతపరచండి.

| | |
|---|---|
| **(A)** క్వామే క్రూమా | **(i)** ఈజిప్టు |
| **(B)** అబ్దుల్ నాజర్ | **(ii)** ఇండోనేషియా |
| **(C)** సుకర్నో | **(iii)** కెన్యా |

**5.** CENTO ను విస్తరింపుము.

**6.** ఈ ఫోటో లోని వ్యక్తి ఎవరు?



**7.** క్రింది వానిలో సరియైన వాక్యాన్ని కనుగొని, రాయండి.

**a)** ఇండియా, బంగ్లాదేశ్ లు 25 సంల శాంతి ఒప్పందంపై సంతకాలు చేశాయి.

**b)** రెండు దేశాల మధ్య గంగా, సింధు నదీజలాల పంపకంలో విబేధాలు ఉన్నాయి.

**8.** సైలెంట్ వ్యాలీ గల రాష్ట్ర చిత్తు పటం గీయండి?

**9.** పర్యావరణ ఉద్యమానికి ఒక ఉదాహరణ ఇవ్వండి?

**10.** మొదటి కాంగ్రేస్సేతర ప్రధాని ఎవరు?

**11.** "పేదలకు ఖర్చు పెట్టే ప్రతి రూపాయిలో కేవలం 15పైసలు మాత్రమే వారికి చేరుతున్నది" అని ఒక బహిరంగ సభలో వాపోయినది ఎవరు?

